# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :307 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 11-02-2024 | పేజీలు:4 వెల: 2.00


### ఆర్థిక సంక్షోభంలో ధృడ నిర్ణయాలు

న్యూఢిల్లీ,ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న ఆర్థిక సంక్షోభాన్ని చాకచక్యంగా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన ఆర్థిక,రాజకీయ సంస్కరణ లతో ముందుకు సాగిన రాజనీతిజ్ఞుడు పీవీ. ఆయన పాలనా ఫలితాలు, ఫలాలు నేటికీమనమంతా అనుభవి స్తూనే ఉన్నాం. వాటి నుండి పాఠాలు నేర్చుకోవడంలో మాత్రం వెనకబడి ఉన్నాం. భారత రాజకీయాలకు కొత్త అర్థాలు చెప్పి..దేశం కోసం పనిచేయడమే కర్తవ్యంగా భావించిన సదా స్మరనీయుడు మన పివి. భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థ సుస్థిరతకు ఆయన అందించిన విలువైన నాయకత్వం సదా స్మరణీయం. యావత్ ప్రపంచం కరోనా సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరీక్షా కాలంలో సామాన్య మానవుడి మనుగడే ప్రశ్నార్థక మవుతున్నది. కరోనా సంక్షోభ సమయంలో, ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ ఆర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తాయి. ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను తీసుకుని వచ్చి ఆయన ద్వారా తన ఆలోచనలను అమలు చేయించి దేశానికి దిశను చూపారు.

# 2.75 లక్షల కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్..



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి భట్టివిక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2,75,891 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.29,669 కోట్లు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కేటాయింపు ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మాత్రమే చేయడం జరిగిందన్నారు. హామీలకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పని ఇంకా కొనసాగుతున్నందున, అది పూర్తయిన వెంటనే అమలుకు అవసరమైన పూర్తి నిధులు కేటాయిస్తాం అని విక్రమార్క తెలిపారు. శాసన మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను చదివివినిపిస్తున్నారు.

ఆరు గ్యారెంటీలకు రూ. 53,196 కోట్లు., గృహజ్యోతికి రూ. 2,418 కోట్లు కేటాయింపు..

హైదరాబాద్ :నాసిరకం విత్తనాలను, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. రైతుకు నష్టం చేసే ఏ విత్తన వ్యాపారినీ కూడా తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.. నాణ్యమైన విత్తన ఉత్పత్తి విషయాల్లో పురోభివృద్ధి సాధించేందుకు సకల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు త్వరలో ఒక నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

కౌలు రైతులకు కూడా రైతు భరోసా

రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇవ్వడానికి మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నామని భట్టి విక్రమార్క శాసనసభలో ప్రకటించారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. రైతుబంధు నిబంధనలను పునఃసమీక్ష చేసి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15 వేలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. అదే విధంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేయబోతున్నామని తెలిపారు. రైతుబీమా పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని చెప్పారు.

రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ..

రైతుల రుణమాఫీపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి రైతు రుణమాఫీపై మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయబోతున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. అందుకు విధివిధానాలను రూపొందిస్తున్నాం. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామన్నారు.ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు..కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఈ కేటాయింపు ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మాత్రమే చేయడం జరిగిందన్నారు. హామీలకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పని ఇంకా కొనసాగుతున్నందున, అది పూర్తయిన వెంటనే అమలుకు అవసరమైన పూర్తి నిధులు కేటాయిస్తాం అని విక్రమార్క తెలిపారు.

గృహజ్యోతి పథకానికి రూ. 2,418 కోట్లు కేటాయింపు..

రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించబోతున్నామని ఆర్థిక భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు ఇప్పటికే మంత్రివర్గ నిర్ణయం జరిగిందన్నారు. దాని అమలుకు కావాల్సిన సత్వర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో రూ. 2,418 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు రూ. 16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు భట్టి తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి స్పష్టం చేశారు.

# పాకిస్థాన్‌లో హంగ్.. ఏ పార్టీకి సంపూర్ణ మెజార్టీ ఇవ్వని ఓటర్లు

ఇస్లామాబాద్: హంగ్ ప్రభుత్వం దిశగా పాకిస్థాన్ అడుగులు వేస్తోంది. గురువారం జరిగిన పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్‌కు ఏ పార్టీ చేరుకోలేదు. దీంతో ఇక్కడ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుతో గెలిచిన ఇండిపెండెంట్‌లు ఆధిక్యం చూపిస్తున్నారు. దీని కోసం అధికారం కోసం మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ మిగిలిన పార్టీలు, ఇండిపెండెంట్ల మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తున్నారు.శుక్రవారం కడపటి వార్తలందేసరికి 224 జాతీయ అసెంబ్లీ సీట్ల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి, అందులో ఇమ్రాన్ మద్దతు ఇండిపెండెంట్లు 92 మంది విజయం సాధించారు. మూడుసార్లు ప్రధానిగా చేసిన నవాజ్ షరీఫ్‌కు చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్)కు 63, బిలావల్ భుట్టో జర్దారీకి చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ)కి 50, మిగిలిన చిన్న పార్టీలు 19 సీట్లను గెల్చుకున్నాయి. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలోని 336 స్థానాల్లో 265 స్థానాలకు (అభ్యర్థి మరణంతో ఒకటి వాయిదా పడింది) ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. పాక్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కనీసం



133 సీట్లు సాధించాలి. మరోవైపు, తమ పార్టీకి మెజార్టీ రాకపోయినప్పటికీ, తమదే విజయమంటూ నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్ పునర్నిర్మాణానికి విపక్ష పార్టీలు కలిసి రావాలని మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.

# జనరిక్ మందులపై మెడ్‌ప్లాస్ కీలక దృష్టి




హరిద్వార్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల రిటైలర్ చెయిన్ మెడ్‌ప్లాస్ హెల్త్ సర్వీసెస్ జనరిక్ ఉత్పత్తుల రంగంలో విస్తృత అవకాశాలపై కీలక దృష్టి కేంద్రీకరించింది. తన ఉత్పత్తులను పోర్టుపోలియోను పెంచుతోన్నట్లు ప్రకటించారు. అదే విధంగా కొత్త స్టోర్ల ఏర్పాటులోనూ వేగాన్ని పెంచుతున్నట్లు చూపించారు. హరిద్వార్‌లో అకూమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ జైంట్ ఎండి సందీప్ జైన్‌తో కలిసి మెడ్‌ప్లాస్ హెల్త్ సర్వీసెస్ ఎండి, సిఐఒ గంగడి మధుకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తమ 706 ఔషదాల్లో 550 కూడా జనరిక్ ఉత్పత్తులే మధునవికర్ రెడ్డిని కలిగి ఉంది. ఇందులో 450 మెజారిటీ ఉత్పత్తులను అకూమ్స్‌తో కాంట్రాక్ట్ డ్రగ్ మానుఫాక్చరింగ్స్ (సిడిఎంఎస్) ఒప్పందం ద్వారా తయారు చేస్తున్నామని తెలిపారు. తమ సొంత నెట్‌వర్క్‌లో ఇంతక్రితం బ్రాండెడ్, జనరిక్ ఉత్పత్తులపై కనీసం 10 తగ్గింపు ధరలను పెంచామని.. ఇటీవల దీన్ని 20 శాతం తగ్గించామని.. మెడ్‌ప్లాస్ బ్రాండ్ ఉత్పత్తులపై 80 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామన్నారు. తమ ఉత్పత్తులు 70 శాతం అవసరాలను తీర్చగలవన్నారు. ఇతర దిగ్గజ ఫార్మా విక్రయ సంస్థలు కూడా జనరిక్ ఉత్పత్తుల గురించి మాట్లాడుతున్నాయని ఆయన చేశారు. దీని ద్వారా గడిచిన ఆరు నెలల్లో 26.2 లక్షల రూపాయలకు దాదాపు రూ.140 కోట్లు ఆదా అయింది. సరసమైన ధరలో విస్తృత శ్రేణిలో నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందించారు. కొత్తగా తాము కేరళ, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లకు విస్తరిస్తున్నట్లు గంగడి మధుకర్ రెడ్డి. వచ్చే ఏడాది కాలంలో కొత్తగా 600 స్టోర్లను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెడ్‌ప్లస్ అమ్మకాల్లో 7-8 శాతం ఆన్‌లైన్‌లో అమ్మకాల ద్వారా చేకూరుతుంది. హైదరాబాద్‌లోని 12 డయగస్టిక్ కేంద్రాలు బాగా పని చేస్తున్నాయి. ఇప్పటికీ పైలట్ ప్రాజెక్టులోనే ఇవి నడుస్తోన్నవి. మెడ్‌ప్లస్ ప్రతి నెలా కోటి మంది వినియోగదారులకు సేవలందిస్తోంది.

## మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు

హైదరాబాద్: 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ప్లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు,చిల్డ్రన్స్ థీమ్స్ పార్కులు,ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు.మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్ హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడుతుందనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు.

# 13న మేడిగడ్డ ప్రాజెక్ట్

## అఖిల పక్షం :కెసిఆర్ కూ ప్రత్యేక ఆహ్వానం..

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలో లోపాలను పరిశీలించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ నెల 13వ తేదీన మేడిగడ్డ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతోంది. ఈ పర్యటనలో పాల్గొనాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను ప్రభుత్వం ఆహ్వానించింది. ప్రాజెక్టు సందర్శనకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌ను ఆహ్వానించే భాద్యతను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి అప్పగించారు. ఈ నెల 13న చేపట్టనున్న మేడిగడ్డ సందర్శనకు అటు బీజేపీ నేతలు కూడా సై అంటున్నారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు ప్రాజెక్టును సందర్శిస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

12న అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్ట్ లపై చర్చ..

అసెంబ్లీ సమావేశాలను ఈ నెల 12వ తేదీతో ముగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఇరిగేషన్ శ్వేత పత్రం విడుదల చేయనున్నారు. ఈ నెల 12వ తేదీన అసెంబ్లీలో ఇరిగేషన్‌పై చర్చ జరగనుంది. విజిలెన్స్ ఇరిగేషన్ అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో మాట్లాడనున్నారు.



మానవ తప్పిదమే

మేడిగడ్డ ప్రాజెక్టులో వరదలు కారణంగా డ్యామేజ్ జరగలేదని మానవ తప్పిదం వల్లే డ్యామేజ్ జరిగిందని విజిలెన్స్ ఇటీవల అంచనాకు వచ్చిన విషయం తెలిసిందే. కాంక్రీట్, స్టీల్ నాణ్యత లోపం గుర్తించిన విజిలెన్స్..ఒకటి నుంచి ఐదో పిల్లర్ వరకు పగుళ్లు ఉన్నట్లు పేర్కొంది. శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. 2018 నుంచి మేడిగడ్డలో జరిగిన నిర్మాణంపై శాటిలైట్ డేటాను విజిలెన్స్ అడిగింది.రెండు మూడు రోజుల్లో విజిలెన్స్ చేతికి శాటిలైట్ డేటా రానుంది.


# పార్లమెంట్ సమావేశాలు ఒక్కరోజు పొడిగింపు అందుకే.. మోదీ కీలక చర్చ..



న్యూఢిల్లీ,ప్రతిపక్షాలపై మోదీ మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ చేయనున్నారా? ఉరుము లేని పిడుగులా చడీచప్పుడూ లేకుండా రాజకీయ ప్రత్యర్థులపై రామ బాణం సంధించనున్నారా? ఈసారి విపక్షాలపై మోదీ వదలనున్న సర్‌ప్రైజ్ మిస్సైల్ ఏంటి? పార్లమెంట్ సెషన్.. ఒక్క రోజు పొడిగింపు దేనికి? కాశ్మీర్‌కు సంబంధించి ఆర్టికల్ 370 రద్దు.ప్రతిపక్షాలపై మోదీ మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ చేయనున్నారా? ఉరుము లేని పిడుగులా చడీచప్పుడూ లేకుండా రాజకీయ ప్రత్యర్థులపై రామ బాణం సంధించనున్నారా? ఈసారి విపక్షాలపై మోదీ వదలనున్న సర్‌ప్రైజ్ మిస్సైల్ ఏంటి? పార్లమెంట్ సెషన్.. ఒక్క రోజు పొడిగింపు దేనికి? కాశ్మీర్‌కు సంబంధించి ఆర్టికల్ 370 రద్దు. అంతకుముందు పెద్ద నోట్ల రద్దు. ఆ తర్వాత ట్రిపుల్ తలాక్ రద్దు. సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్, లేదా జాతీయ పౌర జాబితా, ఉమ్మడి పౌర స్మృతి.. ఇలా ఒక్కటేమిటి, పార్లమెంటులో అయినా, రాజకీయాల్లో అయినా విపక్షాలపై ప్రధాని మోదీ సంధించిన సర్‌ప్రైజ్ మిస్సైళ్లకు అంతే లేదు. అనూహ్యంగా వచ్చిపడే మోదీ పొలిటికల్ క్షిపణులను వ్యతిరేకించలేక, అలాగని అంగీకరించలేక ప్రతిపక్షాలు చాలాసార్లు అడకత్తెరలో పోకచెక్కలా మారాయి. రాజకీయ యుద్ధంలో విపక్షాలను ఊపిరి సలుపుకోనివ్వకుండా శర పరంపరతో చికాకు పెట్టే మోదీ.. మన పొరుగులో పురుగులా మారి మనల్ని ఇబ్బందులు పెడుతున్న పాకిస్తాన్‌కు కూడా తానేంటో సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా రుచి చూపించారు. యురి దాడికి ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్‌లో ఉగ్ర మూకల స్థావరాలపై వైమానిక దాడులతో పాక్‌ని షేక్ చేసి బ్రేక్ చేసేశారు మోదీ.మోదీ వ్యూహాలే అలా ఉంటాయంటారు విశ్లేషకులు. మాటల్లో కాదు చేతల్లో చెప్పడం, చూపించడం మోదీ మార్క్ స్టైల్ అంటున్నారు వాళ్లు. అందరు అసాధ్యం అనుకున్న రామ మందిర నిర్మాణాన్ని కూడా మోదీ సైలెంట్‌గా సక్సెస్ చేసేశారని యావద్భారతం చెప్పుకుందంటారు. ఆయన దగ్గరుండి మరీ రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ట చేయించారు. అదీ మోదీ గ్రేట్‌నెస్ అంటారు బీజేపీ లీడర్లు, కేడర్. అది పార్లమెంటు అయినా బయట అయినా ఎనీ టైమ్ ఎనీ ప్లేస్ ప్రధాని మోదీ సర్‌ప్రైజ్ అటాక్స్‌లో సిద్ధహస్తుడు అంటున్నారు విశ్లేషకులు. మోదీ సంధించే మిస్సైళ్లతో విపక్షాలు ఉక్కిరిబిక్కిరి అయిపోతాయని, వాళ్లకు ఆలోచించుకోవడానికి టైమ్ కూడా ఉండదని, మోదీ అటాక్ అలా ఉంటుందని రాజకీయ వర్గాలు చెబుతాయి. అపర చాణక్యుడిని తలపించే మోదీ ఇప్పుడు తాజాగా విపక్షాలపై రామ బాణాన్ని సంధించనున్నారా అంటే యస్ అంటున్నారు అనలిస్టులు.పార్లమెంటు బడ్జెట్ సెషన్ అయిపోయింది. అయితే దానిని ఒక్క రోజు పొడిగించారు. దీనికితోడు అధికార బీజేపీ ఎంపీలకు విప్ కూడా జారీ చేశారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరూ సభకు హాజరు కావాలని బీజేపీ విప్ జారీ చేసింది. సరిగ్గా ఇదే రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. విపక్షాల్లో కలవరం రేపుతోందంటున్నాయి పొలిటికల్ సర్కిల్స్. రాబోయే ఎన్నికల యుద్ధంలో విపక్షాలను రనౌట్ చేసేందుకు మోదీ మరో నాకౌట్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి రాజకీయ వర్గాలు. అసలు బీజేపీ ఎంపీలకు విప్ జారీ చేయడం వెనుక మోదీ మాస్టర్ మైండ్ వేసిన రాజకీయ పాచిక ఏంటి? పార్లమెంటు సెషన్ వన్డే పొడిగింపు వెనుక ఆంతర్యమేంటి? పార్లమెంటు సాక్షిగా ప్రతిపక్షాలతో వన్డే మ్యాచ్‌కు మోదీ సిద్ధమయ్యారా? ఏవైనా ముఖ్యమైన బిల్స్ తేనున్నారా? రాబోయే ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారా? రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీకి రాజకీయంగా లబ్ధి చేకూర్చే తీర్మానాలు చేయనున్నారా? ఇలా.. విపక్షాలపై మరో సర్‌ప్రైజ్ మిస్సైల్ సంధించనున్నారా? ఇప్పుడు ఇవే ప్రశ్నలు ప్రతిపక్షాల మదిని తొలిచేస్తున్నాయంటున్నారు విశ్లేషకులు.2004-2014 మధ్య పని చేసిన యూపీయే వైఫల్యాలను ఎండగడుతూ ఇప్పటికే పార్లమెంటు సాక్షిగా శ్వేతపత్రం విడుదల చేశారు. ఇక మోదీ దగ్గర మిగిలి ఉన్న అస్త్రాలేంటి అంటే రామబాణం అంటున్నారు విశ్లేషకులు. ఉదయం 11 గంటలకు లోక్‌సభలో రామమందిరంపై స్వల్ప కాలిక చర్చ జరగనుంది. ఆ తర్వాత మధ్యాహ్నం మూడు గంటలకు రాజ్యసభలో రామమందిరంపై చర్చ జరుగుతుంది. చర్చ జరిగితే ఏమవుతుంది అంటే అది రాజకీయ రచ్చగా మారుతుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించలేక వ్యతిరేకించలేక ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఇరుకున పడుతుందంటున్నారు విశ్లేషకులు. అటు ఎన్నికల ముందు, పార్లమెంటు సాక్షిగా కాంగ్రెస్ ఇరుకున పడుతుంది. ఇటు రామభక్తుల క్రెడిట్ దక్కించుకోవడం ద్వారా బీజేపీకి రాజకీయ లబ్ధి చేకూరుతుందంటున్నాయి రాజకీయ వర్గాలు. ఇక ఈ చర్చ దేశం మొత్తం దృష్టిని ఆకర్షిస్తుంది. బీజేపీ వైపు దేశం చూపు ఉంటుంది. కరెక్టుగా ఎన్నికల ముందు జరిగే ఈ చర్చ.. ప్రతిపక్షాలపై మోదీ వదలనున్న రాజకీయ రామబాణం అంటున్నారు విశ్లేషకులు. అటు బీజేపీకి పొలిటికల్ మైలేజ్ రావడంతో పాటు విపక్షాలకు ఇమేజ్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాంగ్రెస్ నేతలపై రాజ్యసభ ఛైర్మన్ ఫైర్..

న్యూఢిల్లీ,భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రదానంపై చర్చ సందర్భంగా శనివారం ఉదయం రాజ్యసభలో తీవ్ర రభస జరిగింది. ఈ చర్చలో ప్రతిపక్ష నేతకంటే ముందుగా చౌదరి చరణ్ సింగ్ మనవడు, ఆర్ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరికి మాట్లాడే అవకాశం ఇవ్వడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏ రూల్ ప్రకారం జయంత్‌కు ముందుగా మాట్లాడే అవకాశం ఇచ్చారని మల్లికార్జున్ ఖర్గే సహా కాంగ్రెస్ నేతలు ఛైర్మన్‌ను నిలదీస్తూ ఆందోళనకు దిగారు.దాంతో ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అసహనానికి లోనయ్యారు. చౌదరి చరణ్‌సింగ్‌ను, ఆయన వారసత్వాన్ని మీరు అవమానిస్తున్నారంటూ మల్లికార్జున్ ఖర్గే, జైరామ్ రమేశ్, ఇతర కాంగ్రెస్ సభ్యులపై ఆయన ఉన్నారు. గతంలోనే చరణ్‌సింగ్ సింగ్‌కు భారతరత్న ఇచ్చేందుకు మీకు టైం దొరకలేదని. రైతుల కోసం పాటుపడిన చరణ్‌సింగ్ గురించి చర్చ జరుగుతుంటే అడ్డుకోవడం ద్వారా మీరు దేశ రైతాంగాన్నే అవమానించారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాష సరిగ్గా



లేదని ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చరణ్‌సింగ్‌ను అవమానిస్తే తాను సహించనని అన్నారు. ఆయన దేశ సమగ్రత కోసం, ప్రజల క్షేమం కోసం కృషి చేసిన మహనీయుడిని కొనియాడారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. చరణ్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని, కానీ చర్చలో జయంత్‌కు ఏ రూల్ ప్రకారం అవకాశం ఇచ్చామని మరోసారి ప్రశ్నించారు.

## సంపాదకీయం

ఆదివారం 11-02-2024

# పోటాపోటీ పత్రాలతో ఎన్నికల వేడి !

ఎన్నికల ముందు ఎవరికి వారు తమ గళాన్ని వినిపిస్తున్నారు. అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ బ్లాక్ పేపర్ విడుదల చేయగా, కేంద్రం ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేసింది. ఇలా పరస్పర విమర్శలకు పెద్దపీట వేవారు. ఎన్నికల వేళ తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. అయితే ప్రజలు ఎవరేంటన్నది గుర్తిస్తారు.రాష్ట్రపతి ప్రసంగాని కి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. నెహ్రూ మొదలు రాహుల్ వరకు విమర్శలు గుప్పించారు. అలాగే కాంగ్రెస్ పాలనాతీరును ఎండగట్టారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రతిపక్షాన్ని దెబ్బతీయాలన్న తలంపుతో బిజెపి, గత పదేళ్ల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్న సంకల్పంతో ప్రతిపక్షం గురువారం పార్లమెంటు వేదికగా రణానికి దిగాయి. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో తాము సమర్థంగా పనిచేస్తున్నామని, గత యూపి హయాంలో జరిగిన దివాళాను సరిచేశామని నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దశాబ్దం క్రితం నాటి యుపిఎ ప్రభుత్వంపై దాడి చేయడమే లక్ష్యంగా 59 పేజీల శ్వేతపత్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనికి కౌంటర్‌గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 'బ్లాక్ పేపర్' పేరుతో 54 పేజీల పత్రాన్నొకదానిని రాజ్యసభలో ప్రవేశపెట్టింది. మొత్తంగా పరస్పర విమర్శలు లక్ష్యంగా ఇరు పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయని చెప్పాలి. పార్లమెంట్ వేదికగా ఇప్పుడు ఇదే ప్రధాన అంశంగా మారింది.దేశ ఆర్థిక స్థితిగతులపై లోక్‌సభ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతూ, యుపిఎ పాలన పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మోడీ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థ దివ్యంగా వెలిగిపోయిందని వెల్లడించారు. స్థూల ఆర్థిక కొలబద్ద ప్రకారం చూసినా యుపిఎ కన్నా ఎన్డీయే ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ తీరు చాలా మెరుగ్గా వుందని ఆమె ఆ పత్రంలో సెలవిచ్చారు. యుపిఏ అవినీతి, ధరలు, చెడ్డ అప్పులు, విధానపరమైన అనిశ్చితితో భారత వ్యాపార వాతావరణాన్ని దెబ్బ తీసిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉందని అన్నారు. పబ్లిక్ ఫైనాన్స్, ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం యుపిఏలో పెరిగిపోయిందని ఆమె ఆరోపించారు. ఎప్పటిలానే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీవరకు కాంగ్రెస్ నాయకుల పై మోడీ ప్రభుత్వం తన అక్కసునంతా ఈ శ్వేత పత్రులో వెళ్లగక్కింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా బిజెపి ఇటీవల వరుస దాడులకు దిగుతోంది. దానికి కొనసాగింపుగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకొచ్చిన ఈ శ్వేత పత్రంలో గత ప్రభుత్వ అసమర్థను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. గత పదేళ్ళ కాలాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసిన్లైతే, గత ప్రభుత్వం వదిలిపెట్టిన సవాళ్ళన్నింటినీ విజయవంతంగా అధిగమించగలిగామని సంతృప్తికరంగా చెప్పగలుగుతామంటూ ఆ పత్రంలో ప్రభుత్వం పేర్కొంది. అయితే అంతటితో అగలేదు. అమృతకాలం ఇప్పడే ప్రారంభమైందని, 2047కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించా లన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది కర్తవ్య కాలమని ఆమె తన పద గాంభీర్యాన్నంతటినీ ప్రదర్శించారు. అంతకుముందే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బ్లాక్ పేపర్‌ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెడుతూ పదేళ్ల నరేంద్ర మోడీ పాలన వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు. బిజెపి హయాంలో అధిక ధరలు, అంతులేని నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆ పత్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ తన వైఫల్యాలను దాచిపెట్టి ఎంతసేపు ప్రతిపక్షాలను ఆడిపోసుకుంటారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవాలను తెలియజే సేందుకు ఈ బ్లాక్ పేపర్ ప్రవేశ పెట్టామని ఖర్గే అన్నారు.మోడీ పదేళ్ల పాలనలో జిడిపి వృద్ధి రేటు ఇదివరకెన్నడూ లేని విధంగా 5 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంది. దేశం చెల్లింపుల సంక్షోభాన్ని ఎదుర్కొం టోంది. బ్యాంకింగ్ వ్యవస్థ ఛిన్నా భిన్నమైంది. నిపుణులు దేశం విడిచి వెళ్లిపోతున్నారు. ఆర్థికమాంద్యం వెంటాడుతోందని పేర్కొన్నారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోవడం, నోట్ల రద్దు, లోపభూయిష్ట జిఎస్‌టి వంటి ఆర్థిక విపత్తులు మోడీ సర్కార్ పుణ్యమేనని బ్లాక్ పేపర్ విమర్శించింది. ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల మిలియన్ల మంది రైతులు, రోజువారీ కూలీకార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరించింది. ఇప్పుడు దేశంలో 'మొదానీ రాజ్' సాగుతోంది అని ఆ పత్రం ధ్వజమెత్తింది. ఆర్థిక నేరగాళ్లకు సురక్షితమైన స్వర్గధామాలను తొలగిస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా క్రోనీ క్యాపిటలిజాన్ని పెంచిపోషిస్తున్నారు. సామాజిక అన్యాయం కింద, గత దశాబ్దంలో 'మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలపై క్రూరమైన వివక్ష, అణచివేత' కొనసాగుతోంది. 'ద్వేషం, మత పరమైన సమీకరణలు , దేశ సామాజిక నిర్మాణ చట్రాన్ని నాశనం చేస్తున్నాయి. 'అగ్నిపథ్' పేరుతో సైన్యాన్ని ప్రభుత్వం అణగదొక్కిందని. ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులను వేధించే సాధనాలుగా మార్చేసింది. ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు, ఆర్‌బిఐ వంటి స్వతంత్రతపైనా దాడులకు దిగుతోందని బ్లాక్ పేపర్ విమర్శించింది. మొత్తంగా పోటాపోటీగా పత్రాలు విడుదల చేశారు. ఎవరికి వారు పరస్పర విమర్శలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తంగా పార్లమెంట్ వేదికగా ఎన్నికల ప్రచారం మొదల య్యిందని చెప్పకనే చెప్పారు.

# రాజ్యాంగ నిర్దేశానికి విరుద్ధం !

న్యూఢిల్లీ, దే శంలో ఏకరూప పౌర స్మృతిని తెచ్చిన మొదటి రాష్ట్రంగా బిజెపి ఏలుబడిలోని ఉత్తరాఖండ్‌లో నిలిచింది. మంగళవారం నాడు ఈ శాసనసభలో ప్రవేశపెట్టడం, బుధవారం నాడు ఆమోదించడం%ొ%అంతా ఆగమేఘాల మీద జరిగింది! ఇందులో అనేక అంశాలపై చర్చించాలని, సెలక్షన్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు విజ్ఞప్తి చేసిన పాలకపక్షం పెడచెవిన పెట్టింది. వాస్తవానికి ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం యుసిసిని తీసుకురావటానికి చాలా ఏళ్లుగా ప్రయత్నం చేస్తోంది. మతపరమైన ఎజెండాతో ముడిపడి ఉన్న మూడు అంశాలు దానికి తొలినుంచీ ఉన్నాయి. అవి : అయోధ్య, జమ్ము కాశ్మీర్ స్వయంప్రతిపత్తికి సంబంధించిన 370 ఆర్టికల్ రద్దు, దేశంలో ఏకరూప పౌరస్మృతిని తేవడం. ఏకాభిప్రాయ సాధన కన్నా బలవంతపు రుద్దుడే తన బాణీగా పెట్టుకున్న బిజెపి, మొదటి రెంటినీ సాధించి, ఇప్పుడు యుసిసిపై దృష్టిని సారించింది.దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన చట్టం ఉండాలని, కానీ, ముస్లింలకు వేరేగా లేదని విద్వేషపూరిత ప్రచారాన్ని కాషాయ పరివారం కుమ్మరిస్తూ ఉంటుంది. నిజానికి దేశంలో ఏ పౌరుడికైనా నేరశిక్షాస్మృతి ఒక్కటే! కులంతో, మతంతో, లింగంతో, ప్రాంతంలో సంబంధం లేకుండా నేరస్తులు ఎవరికైనా ఒకే రకమైన శిక్షను విధించే ఉమ్మడి చట్టాలు ఉన్నాయి. అందులో ఏ మతానికీ, కులానికీ మినహాయింపులు ఉండవు. కానీ, వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాలలో ఆయా తరగతుల నేపథ్యాలు, విశ్వాసాలను అనుసరించి 'పర్సనల్ లా'లు ఉన్నాయి. ఇవి ముస్లింలకు మాత్రమే కాదుబీ హిందువులకూ వారి సంప్రదాయాలను బట్టి నిర్మితమైంది. వీటిపై రాజ్యాంగ నిర్మాణ సమయంలోనే విస్తారమైన చర్చ జరిగింది. వ్యక్తుల విశ్వాసాల్లోకి, జీవిత సంబంధాల్లోకి రాజ్యం దూరకూడదని, బలవంతంగా 'ఒక మూస పద్ధతి'ని అమలు చేయకూడదని రాజ్యాంగ నిర్మాణకర్తలు అభిప్రాయపడ్డారు. యుసిసిని తేవటానికి ముందు ఆయా తరగతుల ప్రజల్లో ఆర్థిక, సామాజిక, లింగ సమానత్వాన్ని సాధించాలని, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని సూచించారు. కానీ, అటువంటి ప్రజాతంత్ర ప్రక్రియ ఏదీ చేపట్టకుండానే హడావిడిగా యుసిసిని ముందుకు తేవడం వెనుక ఉద్దేశం- మైనార్టీల పట్ల విద్వేషం రెచ్చగొట్టడం, మెజార్టీల ఓట్లను కొల్లగొట్టడం తప్ప మరొకటి కాదు. 2018లో మోడీ ప్రభుత్వం నియమించిన 21వ లా కమిషన్ రాజ్యాంగ కర్తల నిర్దేశానికి అనుగుణంగానే



నివేదిక ఇచ్చింది. "ఐక్యంగా ఉండటానికి యుసిసి మాత్రమే పరిష్కారం కాదు.." అని ఊహించూ- ఇప్పటికిప్పుడు దేశంలో ఏకరూప పౌరస్మృతిని అమలు చేయాల్సిన అవసరం లేదు. అంతకన్నా ముందు ఏమేమి చేయాలో స్పష్టమైన సిఫార్సులు చేసింది. అయితే, ఆ సిఫార్సులు తమ లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయి కాబట్టి, మోడీ ప్రభుత్వం వాటిని కాలం గడిచిపోయేదాకా మురగబెట్టి, తరువాత బుట్టదాఖలు చేసింది. యుసిసి అంశంపైనే 2020లో 22వ లా కమిషన్‌ని నియమించింది. ఆ కమీషన్ అధ్యయనం, అభిప్రాయ సేకరణ పనిలో ఉండగానే ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వం యుసిసిపై హడావిడి నిర్ణయం తీసుకుంది !అందరినీ సమానంగా చూసేందుకు ఈ చట్టమని వాక్రుచ్చుతున్న ఉత్తరాఖండ్ ప్రభుత్వం- తనలో దిగజారిన మహిళా హక్కులు, బాలల విద్య వంటి విషయాల గురించి సెలవిస్తే! మానవ హక్కులు, ఆరోగ్యం, తలసరి ఆదాయం వంటి అనేక కొలమానాల్లో ఆ రాష్ట్రం దారుణంగా వెనకబడటానికి కారణం బిజెపి కాదా? దైనందిన జీవన సమస్యలను పరిష్కరించకుండా వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించటం, భావోద్వేగ అంశాల వైపు ఉసిగొల్పడం ఆ పార్టీ సహజ క్రీడ. ఇంకో రెండు నెలల్లో లోక్‌సభ ఎన్నికలు రానున్న తరుణంలో నిరుద్యోగం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ రంగాన్ని అమ్మడం, ప్రజలపై భారాలు ఏర్పాటు చర్చనీయాంశాలు కాకుండా మోడీ ప్రభుత్వం తలపోస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా బిజెపి పాలిత రాష్ట్రాలు ఒక్కొక్కటి యుసిసిని తెర పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశ సమైక్యతకు, సమగ్రతకూ బహుళత్వాన్ని నాశనం చేస్తే ఈ విద్వేష విన్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని, తగిన గుణపాఠం చెప్పాలి!

# పట్టుకోసం బిజెపి యత్నం

కరీంనగర్,దేశవ్యాప్తంగా ఏర్పడిన సానుకూల వాతావరణంలో భాగంగా కరీంనగర్‌లోనూ బీజేపీ పట్ల గతం కంటే మెరుగైన పరిస్థితులు ఉన్నాయని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నది. ఈ వాతావరణాన్ని మరింత సానుకూలంగా మార్చుకునేందుకు కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కూడా ప్రజల వద్దకు చేర్చి వారు పొందుతున్న లబ్దిలో మోదీ ప్రభుత్వ వాటా కూడా ఉందనే అవగాహన కల్పించాలని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని నాలుగు లక్షల హిందూ కుటుంబాలకు అయోధ్యలోని శ్రీరామ చిత్రపటాలను పంపిణీ చేయనున్నారు. గతంలో చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణాలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయి.. అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపడుతున్న ప్రజాహిత యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతోంది. రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. రాష్ట్రంలో బీజేపీ పవనాలు వీస్తున్నాయి. 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాము. కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి మరోమారు లోక్‌సభపై బండి సంజయ్ ఆసక్తిగా ఉన్నారు. ఆయన ఇప్పటికే ప్రచారంలో బిజీగా ఉన్నారు. అలాగే యాత్రకు కూడా రంగం సిద్ధం చేశారు. ఇకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా పోటీకి సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ జిల్లాలో భాజపాకు మంచి పట్టు ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన బండి సంజయ్ భారీగా ఓట్లను రాబట్టారు. అదే ఉత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానంను ఓటర్ల సహకారంతో దక్కించుకోవాలని బిజెపి భావిస్తోంది. ఇక్కడ బిజెపి ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు పోటీ చేస్తారన్న ప్రచారం ఉంది. కానీ సిట్టింగ్‌కే టిక్కెట్ అన్నది ఖరారు అయ్యింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టి కృషితో కరీంనగర్ భాజపా అభ్యర్థి బండిని మరోమారు గెలుపించు కోవాలని పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా మళ్లీ కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా భాజపా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి వివరించాలని బండి కార్యకర్తలకు సూచించారు. ఇదే ఎజెండాగా యాత్రకు సిద్ధం అవుతున్నారు. అవినీతిరహిత పాలన భాజపా ద్వారానే సాధ్యమైందన్నారు. సంస్థాగత నిర్మాణంలోని లోపాలను సవరించుకొని కార్యకర్తలను పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఎరువుల కార్మాగారం ఏర్పాటు ప్రధాని మోదీతోనే సాధ్యమైం దన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో మరోదఫా విజయం సాధిస్తామని బండి సంజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో పట్టు సాధించాలని బీజేపీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో బీజేపీ అత్యధిక పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించింది. కరీంనగర్‌లో మళ్లీ విజయ సాధించేందుకు సిట్టింగ్ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత యాత్ర పేరిట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పర్యటించాలని నిర్ణయించారు. తొలి విడతలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలలో 119 కిలో మీటర్ల యాత్ర చేసేందుకు ఆయన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. 10న కొండగట్టులో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడిపల్లి నుంచి సంజయ్ తన యాత్రను ప్రారంభించా లని నిర్ణయించుకున్నారు. 119 కిలోమీటర్ల ఈ యాత్రను సిరిసిల్ల జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న తంగళ్లపల్లిలో ముగింపు సభను నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేలోగానే తన యాత్రను పూర్తి చేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు రోజుల చొప్పున యాత్ర ఉండేలా రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసుకున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లోని అన్ని మండలాలను చుట్టివచ్చేలా, అత్యధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలతో మమేకం కావాలని, వారి సమస్యలను అడిగితెలుసుకొని పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవాలని ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం వెచ్చించిన నిధులను, అలాగే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తారు. ప్రతి గ్రామంలో ఆ గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధుల వివరాలను తెలుపుతూ ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్రం నుంచి వస్తున్న నిధులపై అవగాహన కల్పించనున్నారు. అన్ని మండలాలతోపాటు మున్సిపాలిటీలు కవర్ అయ్యేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించుకుంటున్నారు. ఈనెల 10న తొలి విడత పాదయాత్రను కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి మండల కేంద్రం నుంచి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి కొండాపూర్, రంగాపూర్, బీమారం, మన్నెగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ గ్రామాల వరకు యాత్ర నిర్వహిస్తారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వాహనాల్లో వెళుతూ గ్రామాల్లో ప్రజలందరిని కలుస్తూ పాదయాత్ర నిర్వహిస్తారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 90వేల పైచిలుకు మెజారిటో గెలుచుకున్న కరీంనగర్ స్థానంలో ఈసారి భారీ మెజార్టీని సాధించి బీజేపీ కంచుకోటగా మార్చుకోవాలని భావిస్తున్నారు.

# మానవ మృగం నేతన్యాహు!



న్యూఢిల్లీ,మానవ మృగం నెతన్యాహు!ఒకవైపు మేకతోలు కప్పుకున్న అమెరికా పులి శాంతివచనాలు, మరోవైపు మానవరూపంలో ఉన్న మృగం ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనియన్లను తుదముట్టించేవరకు మారణకాండను ఆపేది లేదంటూ వీరంగం. గాజాపై ఇజ్రాయిలీ మిలిటరీ చక్రబంధం, మారణ కాండ గురువారం నాడు 125వ రోజులో ప్రవేశించింది. ఒకవైపు ముష్కరదాడులు తిరిగి పారిశుధ్యలేమి, ఆకలి ముప్పుతో లక్షలాది మంది పౌరులు తల్లడిల్లుతున్నారు. ఎప్పుడేం జరుగుతుందో, మధ్యప్రాచ్యం, పశ్చిమాసియాలో ఏపరిణామాలు, ఏపర్యవసానాలకు దారితీస్తాయో తెలియని స్థితి నేడుంది. పన్నె లక్షల మందికి పైగా అమాయక పాలస్తీనియన్లు రక్షణ పొందుతున్న రఫా నగరం, పరిసరాలపై భీకరదాడులు జరపాలని నెతన్యాహు ఆదేశించాడు. ఇప్పటికే దాడుల్లో 27,708 మంది ప్రాణాలు కోల్పోయారు. 67,147 మంది గాయపడ్డారు. బతికి ఉన్నవారికి చికిత్స కోసం ఉన్న ఆసుపత్రులను కూడా నాశనం చేశారు. నిలువనీడ లేకుండా చేసేందుకు గాజాలోని భవనాల కోసం వరుసగా నేలమట్టం చేసుకుంటూ వస్తున్నారు. ఈ పూర్వరంగంలో ఒక మెట్టు దిగివచ్చిన హమాస్ తమ వద్ద ఉన్న బందీలు, ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న తమవారి విడుదలకు నాలుగున్నర నెలల పాటు కాల్పుల విరమణ సంధి ప్రతిపాదన చేసింది. దీని గురించి చర్చించేందుకు తమ ప్రతినిధి బృందం ఈజిప్టు రాజధాని కైరో వెళుతున్నట్లు హమాస్ సీనియర్ నేత ఒసామా హమదాన్ ప్రకటించాడు. ఆ బృందం ఇంకా అక్కడికి చేరుకుందో లేదో తెలియక ముందే ససేమిరా అంగీకరించేది లేదంటూ నెతన్యాహు ప్రకటించాడు. శాంతి యత్నాలంటూ పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, అధినేత జో బైడెన్ ఇప్పుడేం చేస్తారో చూడాలి. యావత్ ప్రపంచం, ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో మెజారిటీ దేశాలు డిమాండ్‌గా ఇజ్రాయిల్ దుర్మారాన్ని నిలిపి వేయిస్తారా లేక ఆత్మరక్షణ పేరుతో ఇంకా మద్దతు ఇస్తారా!గాజాను స్వాధీనం చేసుకునేందుకు, హమాస్‌కు ఎలాంటి పాత్ర లేకుండా అవసరమైతే తదుపరి నెలలపాటైనా దాడులను కొనసాగిస్తామని నెతన్యాహు చెబుతున్నాడు. ఇప్పటికే పాలస్తీనా ప్రాంతాలైన గాజ, పశ్చిమ గట్టులో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. గడచిన నాలుగునెలల కాలంలో 84 మంది పాలస్తీనియన్ జర్నలి స్టులను చంపివేశారని వారిలో 20 మంది యుద్ధ రంగంలోనే మరణిం చారని ఆ ప్రాంతంలో జర్నలిజాన్ని తుడిచిపెట్టారని సరిహద్దులు లేని విలేకర్ల సంస్థ (ఆర్‌ఎస్‌ఎఫ్) ప్రకటించింది. తక్షణమే ఈ మారణకాండను నిలిపివేసేందుకు అంతర్జాతీయ సంస్థల ఒత్తిడి తేవాలని, జర్నలిస్టుల రక్షణకు ఐరాస భద్రతా మండలి తీర్మానం 2,222ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్‌లోని హిజబుల్లా సాయుధ సంస్థ సరిహద్దులో ఉ న్న ఇజ్రాయిల్ మిలిటరీపై క్షిప ణులతో దాడులకు దిగింది. దానికి ప్రతిగా యుద్ధ విమానాలతో ఇజ్రాయిల్ తెగబడింది. శాంతి ప్రతిపాదనలను నెతన్యాహు తిరస్కరించిన తరువాత కూడా అమెరికా మంత్రి బ్లింకెన్ టెల్ అవీవ్‌లో కొందరు మంత్రులతో మాట్లాడినట్లు. తమ బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి అంగీకరించడం అంటే హమాస్ విశ్వసనీయతను అంగీకరించడం, దానికి గుర్తింపునివ్వటమే, అమాయకుల ప్రాణాలు హరించటమే అనే భావనతో నెత న్యాహు ఉన్నాడు. బందీలుగా ఉన్నవారి రక్షణ గురించి తన రాజకీయ భవిష్యత్, ప్రయోజనాలను గురించే చూస్తున్నాడు తాజా వైఖరితో మరింత స్పష్టమైంది. ఇలాంటి ఇజ్రాయిల్‌ను బేషరతుగా అమెరికా సమర్థించనుందనే విశ్లేషణలు వెలువెత్తాయి. గాజాపై త్రివిధ ప్రదర్శన విరుచుకుపడింది. కొంపగోడు కోల్పోయిన జనాలను అటు నుంచి ఇటు నుంచి అటు తరుముతూ రాక్షసానందం పొందుతున్నాయి. ప్రారం భం నుంచి జరుగుతున్న పరిణామాలు, అమెరికా తీరు తెన్నులను చూసినప్పుడు నిజానికి ఇదేమీ ఆశ్చర్యం కలిగించే పరిణ మం కాదు. పాలస్తీనియన్లపై మారణకాండ జరుపుతున్న ఇజ్రాయిలీ దురహంకారులది ఎంత బాధ్యత ఉందో దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాలదీ అంతే బాధ్యత, నేరం కూడా ఉందన్నది స్పష్టం. ప్రపంచ వ్యాపితంగా ప్రతి రోజూ ఈ దుర్మా ర్గాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు జరుపుతున్నా మానవతావాద కబుర్లు చెప్పే ఈ ప్రబుద్ధులకు పట్టలేదు. వీరి దుర్మార్గాన్ని మరింతగా ఎండగడుతూ ఒత్తిడి పెంచడం తప్ప మరొక మార్గం లేదు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

హైదరాబాద్,బిఆర్‌ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రులు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల.. ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉ చిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు అటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించు కోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్‌ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని ఆగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్‌ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్‌ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని.. బీఆర్‌ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళ్లు..ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎప్పుడైనా ఆటోడ్రైవర్లను ఆదుకుందా అని ప్రశ్నించారు. పేద మహిళలు ప్రయాణించేది ఆర్టీసీ బస్సుల్లోనే అని.. అలాంటి పేద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం కల్పిస్తే.. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారామె. మహిళలకు ఫ్రీ బస్సు ఉండాలా.. వద్దా అనే విషయంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వాలని.. పేద మహిళలకు ఎందుకు ఫ్రీ బస్సు జర్నీ వద్దని ఎందుకు అంటున్నారో చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి.. ప్రయాణికులపై భారం వేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు

# ఎంపిలతో కలసి మోడీ లంచ్

న్యూఢిల్లీ,దేశ ఆర్థిక వ్యవస్థపై కేంద్రం విడుదల చేసిన శ్వేతపత్రంపై పార్లమెంట్‌లో శుక్రవారం చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఈ క్రమంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో ఓ అనూహ్య దృశ్యం కన్పించింది. పార్టీలకు అతీతంగా కొంతమంది ఎంపీలతో కలిసి ప్రధాని మోదీ పార్లమెంట్ క్యాంటీన్ లో భోజనం చేసి అందర్నీ ఆశ్చర్యపర్చారు. భాజపాతో సహా పలు పార్టీలకు చెందిన ఎనిమిది మంది ఎంపీలను ప్రధాని నేడు లంచ్‌కు ఆహ్వానించారు. దీనిగురించి మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎంపీలకు ప్రధాని నుంచి ఫోన్ వచ్చింది. 'పదండి.. ఈ రోజు మీకో పనిష్మెంట్ ఇస్తాను' అని మోదీ వారితో సరదాగా అన్నట్లు సమాచారం. అనంతరం ఎంపీలతో కలిసి ప్రధాని పార్లమెంట్ క్యాంటీన్‌కు వెళ్లారు. భాజపా ఎంపీలు హీనాగవిత్, ఎల్.మురుగన్, టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ ఎంపీ రితేశ్ పాండే తదితరులు ప్రధానితో కలిసి భోజనం చేశారు. దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిన ఈ లంచ్‌లో ప్రధాని మోదీ పలు విషయాలపై ముచ్చటించినట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటనల విశేషాలు, వ్యక్తిగత విషయాలను ఆయన పంచుకున్నట్లు సమాచారం. తనతో పాటు ఆ ఎంపీల భోజనానికి అయిన ఖర్చును ప్రధానే చెల్లించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అగ్రనేత



# కఠిన చర్యలు..

భద్రాద్రికొత్తగూడెం,జిల్లాలో అటవీ భూములను ఆక్రమించే వారిని, అటవీ జంతువులను వేటాడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేరు. అటవీ అధికారులు ఇందుకోసం ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఓవైపు అడవుల రక్షణ మరోవైపు హరితహారంలో మొక్కలు నాటడం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారు. ఇప్పటికే అడవులకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయగా సత్ఫలితాలు ఇస్తున్నాయి. అటవీ సంపదను దోచుకునే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోబోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అటవీ సంపదను దోచుకునే వారిపై ఇకనుంచి సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూముల ఆక్రమణ దారులపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ, అటవీ శాఖ సమన్వయంతో పనిచేసే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఇందు కోసం పోలీస్, అటవీశాఖలు సంయుక్తంగా పనిచేసి అటవీ సంపదను కాపాడాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశారు. అటవీ, పోలీస్ శాఖలు సమ న్వయంతో జిల్లాలో అటవీ సంపదను కాపాడుకోవాలని అటవీ అధికారులు అన్నారు. అటవీ సంపద ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒక్కటైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ సంపద అక్రమార్కుల పాలు కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ సంపదను కాపాడుకునేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 20 చెక్‌పోస్టులతో పాటు అదనంగా ఆరు చెక్‌పోస్టుల ఏర్పాటునకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. కలప అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అడవుల రక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో భారీగా మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఉంటే మొక్కలను సులువుగా ఆయా గ్రామాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రజలను అత్యధికంగా భాగస్వాములను చేయనున్నారు.నర్సరీలోనే ఆ పంచాయతీల్లో, మండలాల్లో మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికా రూపకల్పన చేశారు. ఇతర మండలాల నుంచి మొక్కలను తీసుకువచ్చి మొక్కలు నాటేలా కాకుండా ప్రతి గ్రామ పంచాయతీ ఖచ్చితంగా ఒక నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచే బాధ్యతను అప్పగించారు. జిల్లాకు నిర్ధేశించిన మొక్కల లక్ష్యాన్ని నాటేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేయడంతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపడుతున్నారు. టేకు వృక్ష జాతి అంతరించిపోయే దశలో ఉండడం, గృహ, ఫర్నీచర్ అవసరాలతో పాటు, ఎక్కువ విలువ కలగడంతో టేకు మొక్కలు నాటేలా ప్రభుత్వం నిర్దేశించింది. ఎలాంటి వాతావరణంలోనైనా టేకు మొక్కలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందునే టేకు మొక్కలను పెంచనుంది. టేకు మొక్కలు మినహాయిస్తే మిగతా పూలమొక్కలు, పండ్ల మొక్కలను పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రోడ్ల వెంట నాటనున్నారు. టేకుతో పాటు వెదురు, దానిమ్మ, నిమ్మ, జామ, సీతాఫలం, బొప్పాయి, కర్జూరం, నిద్ర గన్నేరు, మల్బర్ వేప, గానుగ, వేప, కదంబ, గుల్‌మొహర్, మారేడు, స్పాంథోడియా, కరివేపాకు, గోరింట, ఉసిరి, చింత, రేగు, ఈత, నేరేడు తదితర మొక్కలు ఈ నర్సరీలో పెంచనున్నారు.

# ఎన్నికల నగారా ?

హైదరాబాద్,త్వరలో లోక్‌సభ ఎన్నికల నగారా మోగనుంది. ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు చెక్ పెడుతూ.. మార్చి రెండో వారంలోనే పార్లమెంట్ ఎన్నికలు, 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సన్నాహాలు చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టిన ఎలక్షన్ కమిషన్ పలు రాష్ట్రాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతోంది.త్వరలో లోక్‌సభ ఎన్నికలతో దేశంలో ఎన్నికల మూడ్ నెలకొంది. ముందుస్తు ఎన్నికలు జరగొచ్చుంటూ జోరుగా ప్రచారం సాగింది. ఫిబ్రవరి తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు వచ్చే అవకాశముందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే.. ఈ ప్రచారానికి చెక్ పెడుతూ మార్చి రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని వెల్లడించాయి ఎలక్షన్ వర్గాలు. అయితే.. గతసారి 2019లో జరిగిన ఎన్నికలకు కూడా మార్చి 10వ తేదీన షెడ్యూల్ ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం.ఈ సారి కూడా అదే తరహాలో ఎన్నికలు నిర్వహించేందుకు దృష్టి సారించిన అధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒరిస్సాకు వెళ్లనుండగా.. ఆ తర్వాత బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యూపీలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిన జమ్మూకశ్మీర్‌లోనూ కేంద్ర ఎన్నికల సంఘం పర్యటించనుంది.ఇప్పటికే ఏపీలో పర్యటించిన ఈసీ.. అక్కడి పరిస్థితులపై పరిశీలించింది. రాష్ట్రంలో రాజకీయంగా నెలకొన్న సమస్యలను పలు పార్టీల నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే.. ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికే టెన్త్, ఇంటర్ పరీక్షలు కూడా జరిగే అవకాశం ఉండగా.. ఏపీలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న దానిపై ఇంకా క్లారిటీ లేదు. ఇప్పటి వరకూ వచ్చిన సర్వేల ఆధారంగా చూస్తే.. ఏపీలో ఈసారి టిడిపి-జనసేన కూటమి అధికారం లోకి రానుంది. మరోవైపు వైసీపీకి ఫేవర్ గానూ పలు సర్వేలు వెల్లడయ్యాయి. వైసీపీలో సిట్టింగులకు అధిష్ఠానం మొండిచేయి చూపడంతో.. పార్టీకి పలువురు నేతలు రాజీనామాలు చేసి.. టిడిపి, జనసేన పార్టీల్లో చేరారు. మరికొందరు నేతలు సైతం పక్కచూపులు చూస్తున్నారు. కొందరికి పోటీ స్థానాలను మార్చడం, మరికొందరికి అసలు టిక్కెట్టే ఇవ్వకపోవడంతో అధిష్ఠానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పైకి పార్టీ ఏది చెప్తే అది చేస్తామంటూనే.. తమ అనుచరుల వద్ద పార్టీపై అసంతృప్తిని బయటపెడుతు న్నారు. పార్టీకోసం ఎంత సేవచేసినా.. ఇప్పుడు అసలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

## లక్నేపల్లిలో జన్మించిన పాములపర్తి

హైదరాబాద్, మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న'ను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆయన పూర్తి పేరు పాములపర్తి వెంకట నరసింహారావు. తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921, జూన్ 28న రుక్నాబాయి, సీతారామారావు దంపతులకు పీవీ జన్మించారు. ఆ తర్వాత పూర్వపు కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు అతన్ని దత్తత తీసుకోవడంతో పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. చదువుల అనంతరం ఆయన రాజకీయాలపై అడుగులు వేశారు. 1951లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యుడిగా స్థానం పొందారు. తన రాజకీయ జీవితాన్ని జర్నలిస్టుగా ప్రారంభించి, కాకతీయ పత్రికలో 'జయ' అనే మారుపేరుతో 1950 ప్రాంతంలో ఆర్టికల్స్ రాశారు. 1957లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా మంథని నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1962, 1967, 1972లో వరుసగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన అనంతరం ఆయనకు మంత్రి పదవి దక్కింది.

# మేడిగడ్డలో 5 లోపాలు



హైదరాబాద్ : కాళేశ్వరం ఎత్తిపోతల సాగు నీటి ప్రాజెక్టుకు గుండెకాయ వంటి మే డిగడ్డ కుంగుబాటు వెనుక దాగి ఉన్న కఠోర వాస్తవాలు విజిలెన్స్ విచారణలో వెలుగులోకి వచ్చాయి. గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు కుంగి పోయిన బ్యారేజీ పిల్లర్లే అద్దం పట్టారు. ప్రాణహిత గోదావరిలో కలిసిన చోట నిర్మించిన మే డిగడ్డ బ్యారేజీ ద్వారా నీటిని ఎత్తిపోసిన అన్నారం , సున్నాళ్ల బ్యారేజీలకు ఎత్తిపోసి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన కాలువల్లోకి గోదావరి నదీ జలాలను పారించాలని ప్రధాన లక్ష్యం కాగా, అధికారుల బాధ్యతలు నిర్వర్తించారని విజిలెన్స్ నివేదిక పరిశీలిస్తోంది. బ్యారేజి డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని విజిలెన్స్ విచారణలో తేలింది. బ్యారేజి నిర్మాణం ప్రతిపాదిత గోదావరి నదీగర్భంలో బలమైన పునాదులకు పట్టులేదని తెలిసిన గుడ్డిగా డిజైన్‌లకు ముద్ర వేయించినట్లు తెలుస్తోంది.విజిలెన్స్ విచారణలో ప్రధానంగా ఐదు అంశాలు బయటకు వచ్చాయి. 2019లో బ్యారేజిని ప్రారంభించాక ఆపరేషన్, మెయింటినెన్స్‌ను ఏ మాత్రం పట్టించుకోలేదు. బ్యారేజి ప్రా రంభానికి ముందు , ఆ తరువాత బ్యారేజి పటిష్టతకు సంబంధించిన పరీక్షలు , ప్రమాణాలు ఏవీ పాటించలేదు. 2020మే 18నాడే బ్యారేజికి డ్యామేజి జరిగింది. దెబ్బతిన్న రిపేర్లు చేయలేదు. నాలుగు సార్లు నోటీసులు ఇచ్చినా ఏజెన్సీ పట్టించుకోలేదు. కాఫర్‌డ్యాం , షీట్స్, పిఆర్ పిచింగ్‌లు తొలగించబడలేదు. బ్యారేజి ఏడవ బ్లాక్‌లో 16 నుంచి 21వ పియర్స్ నిర్మాణాలు దెబ్బతిన్నాయి. రాఫ్ట్ మెటీరియల్ కొట్టుకు పోయింది. త్రీడి మోడల్ స్టడీలో కీలక అంశాలు బయటపడ్డాయి. 50వ శరతు ప్రకారం కాంట్రాక్టర్లు పనులు చేయలేదు. ఐదు సీజన్లు పూర్తా కాఫర్ డ్యాం తొలగించలేదు.


### అంచనాల కనికట్టు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణదశ పనుల్లోనే వ్యయాలకు సంబంధించి ప్రాథమిక అంచనాలను కనికట్టు చేసినతీరు విస్మయం కలిగిస్తోందని విజిలెన్స్ స్పష్టం చేసింది. 1853కోట్ల రూపాయలతో పూర్తి కావాల్సిన బ్యారేజిపైన ఏకంగా 2760కోట్లు అదనంగా ఖర్చు చేయటం పలు సందేహాలకు తావిచ్చింది. దేశ నీటిపారుదల రంగం చరిత్రలో ఒక ప్రాజెక్టు నిర్మాణ పనులపై నిర్ణీత సమయంలో ఇంత పెద్ద ఎత్తున అంచనాలు బూస్టప్ చేయటం మేడిగడ్డలోనే జరిగింది. గోదావరి నదీజలాలను ఎత్తిపోసి ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న లక్షంతో అప్పటి ప్రభుత్వం 1853.32కోట్ల ప్రాధమిక అంచనాలతో గోదావరి నదిపై మేడిగడ్డ బ్యారేజిని ప్రతిపాదించింది. ఆ తర్వాత ఈ బ్యారేజీ పనులు ప్రారంభం కాకముందే అంచానాలు భారీగా పెరిగాయి. 2016 మార్చిలో బ్యారేజికి నిర్మాణం కోసం రూ.2591కోట్లతో ప్రభుత్వం పరిపాలనపై ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పనులు ప్రారంభమయ్యాక అంచెలంచలుగా బ్యారేజి నిర్మాణ వ్యయపు అంచనాలు పెరుగుతూ పోయాయి. 2018 మే 19నాటికి బ్యారేజి నిర్మాణ వ్యయపు అంచనాలు రూ.3260కోట్లకు పెంచారు. 2019 జూన్ 19న ప్రభుత్వం కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పధకాన్ని ప్రారంభించి తెలంగాణ ప్రజలకు అంకితం చేసింది. అయితే ప్రాజెక్టు ప్రారంభమయ్యాక కూడా మేడిగడ్డ బ్యారేజి నిర్మాణపు అంచనాలు ఆగలేదు. మేడిగడ్డ నిర్మాణ వ్యయాన్ని 2021 సెప్టెంబర్ 6న తాజా మదింపు పేరుతో రూ.4613కోట్లకు పెంచారు. ప్రాథమిక అంచనాతో ఏకంగా 133.67 శాతం అంచనాలు.నిర్మాణరంగంలో పనులు జాప్యం జరిగే కొలది నిర్మాణ వ్యయభారం కూడా పెరుగుతూ వుంటుంది. స్టీలు ధరలు, సిమెంట్ ధరలు, డీజిల్ తదితర నిర్మాణరంగంలో వాటి ధరలు పెరుగుతున్నందున ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు వ్యయపు అంచనాలు కూడా పెంచుతుంటారు.అయితే మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో ప్రభుత్వం నిర్ణయించిన సమయం కంటే ముందుగానే పనులు పూర్తయ్యాయి. టెండర్ల సమయంలో కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారమే ఎస్ఎస్ఆర్ రేట్లకు ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. కాంట్రాక్టు సంస్థపైన ఎక్కడా స్టీలు సిమెంట్ తదితర మెటీరియల్ ధరల అదనపు భారం పడినట్టు విజిలెన్స్ దృష్టికి రాలేదు. అయినప్పటికీ మేడిగడ్డ నిర్మాణంలో రూ.2760కోట్లు అదనంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడింది. అంచనాల పెంపుదలకు కారణాలు ఏమిటన్నది విచారణలో తేలాల్సివుంది.మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం సందర్భంగా అడుగడుగునా ఉల్లంఘనలు జరిగాయి. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్స్ ప్రకారం కాంటాక్టు సంస్థ పనులు నిర్వహిస్తోంది. ఆ పనుల నియమ నిబంధనల ప్రకారం, నిర్ణీత ప్రమాణాల మేరకు జరిగే బాధ్యత అధికారులపైనే ఉంటుంది. పని చిన్నదైనా పెద్దదైనా ప్రభుత్వం నీటిపారదుల రంగంలో క్షేత్ర స్థాయిలో, ఆపైన డిఇ, ఆపైన ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ పనుల తీరు,వాటి ప్రామాణిక కంటికి రెప్పలా కాపాడాల్సివుంటుంది. పనులను ఎస్ఇ పర్యవేక్షించాల్సివుంది. ఆపైన చీఫ్ ఇంజనీర్ , చిట్టచివరణ ఇఎన్‌సి మేడిగడ్డ నిర్మాణ పనుల్లో బాధ్యత వహించాల్సివుంటుంది. కాకుండ నిర్మాణాలకు ఉపయోగించే స్టీలు , సిమెంట్ , ఇసుక నాణ్యతలను ప్రయోగశాలలో పరీక్షించి అనుకూలత పొందాలంటే మెరియల్టీ వాడేందుకు అనుమతి ఉంది. నిర్మాణ సమయంలో పూర్తి పనులు , నిర్మాణం ధృఢత్వం వంటి వాటిని క్వాలిటీ కంట్రోల్ విభాగం ద్వారా పరీక్షలు జరిపిన తర్వాత పనులకు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. మధ్యలో థర్డ్ పార్టీ ద్వారా పరీక్షలు ఉండనే ఉన్నాయి. అయినా మేడిగడ్డ కుంగిపోయిందంటే నిర్మాణ పనుల నాణ్యత ఉల్లంఘ న ఏ మేరకు జరిగిందో అర్థం చేసుకోవచ్చు.

### అసెంబ్లీకి విజిలెన్స్ మధ్యంతర నివేదిక !

కాళేశ్వరం ఎత్తిపోతల నీటి పథకం పనుల్లో అవినీతి ,అక్రమాలకు సంబంధించి సాగు విజిలెన్స్ స్థాయిలో క్షేత్ర తనిఖీలు నిర్వహించి లభ్యమైన కీలక ఆధారాలను సేకరించి ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక సమర్పించింది. ఈ నివేదికపై ఏవిధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఈ పథకంలో జరిగిన అక్రమాలపై సిట్టాంగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపారు. అయితే విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవచ్చని సూచించినట్లు సిఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు. ఈ కోసం మంత్రివర్గంలో చర్చించాలా లేక నేరుగా అసెంబ్లీలోనే చర్చించాలా అన్నది నిర్ణయించనున్నట్టు సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని విజిలెన్స్ విచారణలో తేలిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డతోపాటు అన్నారం బ్యారేజి కూడ ప్రమాదకర పరిస్థితి ఉందని విజిలెన్స్ మధ్యంతర నివేదిక వెల్లడించింది.

# దక్షిణాది నుంచి ఎదిగిన తొలి తెలుగు ప్రధాని



హైదరాబాద్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణ నుంచి ఎంపికైన తొలి ముఖ్యమంత్రిగా తెలుగు జాతి అంతా సగర్వంగా చెప్పుకునేలా దక్షిణ భారతదేశం నుంచే ప్రధాని పదవిని అధిష్ఠించిన మొట్టమొదటి వ్యక్తిగా పీవీ నరసింహారావు రాజకీయాల్లో ప్రత్యేక స్థానం పొందారు. ఒక్క రాజకీయ రంగమే కాదు, సాహిత్యంలోనూ ఆయన సృజన ఎంతో గొప్పది.. కవిగా, కథకునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, అనువాద రచయితగా, విమర్శకునిగా ఆయన విశ్వరూపం బహుముఖం. పద్దెనిమిది భాషలలోఆయన పాండితీ ప్రకర్ష కలిగిన వారు. అర్థశాస్త్రంలో ఎంత పట్టుందో, ఆధ్యాత్మిక విషయాలలోనూ అంతే పట్టుంది. ఈ శతాబ్ది దేశ చరిత్రలో ఇంతటి విశిష్ట విలక్షణ, బహుముఖ ప్రతిభాశాలి పీవీ ఒక్కరే. మనజాతి గౌరవాన్ని,ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పిన తెలంగాణ విలక్షణ నేత దివంగత పివి నరసింహారవు. పీవీ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది. సామాన్యుడు మాన్యునిగా ఎదగడం అన్నది పివికి మాత్రమే దక్కిన అరుదైన అదృష్టంగా చూడాలి. పీవీ రాజకీయ ప్రస్థానం 1952 జనరల్ ఎలక్షన్లతో మొదలైంది. అలా 1962లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో తొలిసారి న్యాయశాఖ, జైళ్లు, సమాచారశాఖ మంత్రిగా చేరి తన సంస్కరణల పర్వానికి తెరదీశారు. తదుపరి దేవాదాయ శాఖ వైద్య ఆరోగ్య శాఖ, విద్యామంత్రిత్వ శాఖలను సమర్థంగా నిర్వహించారు. పీయూసీకి బదులు మళ్లీ ఇంటర్మీడియట్‌ను తెలుగు మీడియంతో ప్రవేశపెట్టడమే కాదు, తెలుగు అకాడమికి రూపకల్పన చేసారు. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రోద్యమ సెగవల్ల కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయగా, 1971లో పీవీ ముఖ్యమంత్రిగా నియుక్తులయ్యారు. 1972 అసెంబ్లీ ఎన్నికల్లో పీవీ భారీ మెజారిటీ సాధించి భూ సంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టి విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అయితే తెలంగాణలోని భూస్వాములకు పీవీ సంస్కరణలు నచ్చక, ఆయనకు వ్యతిరేకంగా కేంద్రంలో హై కమాండ్‌ను కలిసి, పీవీ వల్ల పార్టీకి నష్టం వాటిల్లుతుందని ప్రచారం చేశారు. అయితే భూ సంస్కరణలు ఆవశ్యకతను సోదాహరణంగా వివరించి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీని మెప్పించారు. 1970లో ఆంధప్రదేశ్ హైకోర్టు ముల్కీ నిబంధనలు చెల్లుతాయని ఇచ్చిన తీర్పును, 1972 ఫిబ్రవరి 4న హైకోర్టు ధర్మాసనం రద్దు చేయటంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం మొదలైంది. అది రాను రాను పీవీ వ్యతిరేక ఉద్యమంగా మారటంతో 1973 జనవరి 17న పీవీ ప్రభుత్వం రాజీనామా చేసింది. దాంతో పీవీ శకం ముగిసిందని, పీవీ వ్యతిరేక వర్గం సంతోషించింది. భూ సంస్కరణల చట్టం తెచ్చి పీవీ ముఖ్యమంత్రిగా విఫలమయ్యాడని చాలామంది ప్రచారం చేశారు. ఆంధ్రోద్యమం వల్లనే పీవీ రాజీనామా చేయాల్సి వచ్చింది. అనంతరం రాష్ట్రపతి పాలనే విధించారుగానీ పీవీ బదులు వేరే ముఖ్యమంత్రిని నియమించలేదు. కాని వారి సంతోషం ఎంతో కాలం నిలువలేదు. పీవీ వంటి మేధావి సేవలు రాష్ట్రస్థాయి కన్న అఖిల భారత స్థాయిలోనే అవసరమని భావించి, ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనతో పీవీని రాజకీయంగా దూరం చేయడానికి కొందరు అవకాశంగా వాడుకోవాలనుకున్నారు. నట్వర్‌సింగ్, అర్జున్‌సింగ్, ఎన్డీ తివారీ ప్రభృతులు ఇందులో ఉన్నారు. పీవీతో రాజీనామా చేయించడానికి వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మొత్తానికి ఐదేండ్ల కాలంలో పీవీ దేశానికి సుస్థిర ప్రభుత్వాన్ని, పాలనను ఇచ్చారు. అంతేకాదు అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ఠను ఇనుమడింప చేశారు.మహారాష్ట్రలో ఉండగా గోపాల కృష్ణ గోఖలె ప్రభృతుల ఉపన్యాసాలు, మహారాష్ట్రలో వీరసావర్కర్ ప్రబోధాలు అక్కడి సంస్కృతి పీవీ జీవిత లక్ష్యాన్ని స్వాతంత్ర్యోద్యమం వైపు మరల్చాయి. ఆ సమయంలో మరాఠీ కన్నడ భాషల్లో పట్టుసాధించిన పీవీ హరినారాయణ్ ఆప్టె రచనలు, సంత్ తుకారాం అభంగాలు చదివి అనువాదాలకు ఉపక్రమించారు. బీఎస్సీ యూనివర్సిటీ ఫస్ట్‌గా నిలిచిన పీవీ నాగపూర్ యూనివర్సిటీలో లా చదివి, న్యాయవిద్యలోనూ సర్వోన్నత శ్రేణి సాధించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం పీవీ ప్రతిభను ప్రశంసించి, జుడిషియల్ సర్వీస్‌లో చేరాలని ఆహ్వానించగా తిరస్కరించి, హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభల నిర్మాతలలో ప్రముఖంగా పేర్కొనదగిన బూర్గుల రామకృష్ణారావు వ్యక్తిత్వం పీవీని ఆకర్షించింది. ఆయన వద్ద జూనియర్‌గా చేరి న్యాయవాద వృత్తిని కొంతకాలం కొనసాగించారు. స్వామి రామానంద తీర్థ పిలుపునందుకొని వకాలత్ వృత్తికి స్వస్తి చెప్పి హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్య సమరంలో పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు..సిఐడి ఛార్జిషీటును తిరస్కరించిన ఎసిబి కోర్టు

విజయవాడ,అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ వేసిన ఛార్జిషీట్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. సీఐడీ అధికారులు గురువారం ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి నారాయణ, లింగమనేని రమేష్, రాజశేఖర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అయితే శుక్రవారం ఈ కేసుపై జరిగిన విచారణలో సీఐడీ చార్జ్‌షీట్‌ను కోర్టు తిరస్కరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం అనుమతి లేదని కోర్టు స్పష్టం చేసింది. చార్జిషీట్ వేయాలంటే సెక్షన్ 19 ప్రకారం అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

# ఆన్‌లైన్ ద్వారా మేడారం దేవతలకు బంగారం

హైదరాబాద్,అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క-సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం అమ్మవార్లకు ఇచ్చే నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. మీసేవ, పోస్టాఫీసులతో పాటు 'టీ-యాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.

# రోజాకు సుడిగాలి..!

చిత్తూరు :చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో మంత్రి రోజాకు ఎదురు గాలి వీస్తోంది.. అటు వైసీపీ లోకల్ లీడర్లు ఈ సారి ఆమెకు నగరి టికెట్ దక్కకుండా చేయడానికి తాడేపల్లిలో పావులు కదుపుతుంటే.. మరో వైపు వైసీపీ అభ్యర్థిగా పోటీకి గట్టి కేండెట్ రెడీ అయిపోతున్నారు. ఆ క్రమంలో అక్కడ విచిత్రమైన రాజకీయం కనిపిస్తోంది. వైసీపీ పెద్దలు రోజాను మార్చి రక్తసంబంధీకుల మధ్య పోటీ పెట్టే పరిస్థితి కనిపిస్తుండటం ఆసక్తికరంగా తయారైంది. అసలు రోజా నియోజకవర్గంలో ఏం జరుగుతోంది.. ఆమెకు చెక్ పెట్టడానికి రేసులోకి వచ్చిందెవరు?చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి రోజాకు ఎదురుగాలి వీస్తుందని రేసులోకి వచ్చారంట. ముద్దు కృష్ణమ నాయుడు మరణం తర్వాత తొలిరోజుల్లోనే భాను ప్రకాశ్, జగదీష్‌ల మధ్య వారసత్వపు వార్ నడిచింది.. అయితే 2019 భానుకి టీడీపీ టికెట్ ఇవ్వడంతో జగదీష్ సైలెంట్ అయిపోయారు .. ఆ ఎన్నికల్లో ఆయన అన్నకు ప్రచారం కూడా చేయలేదు సరికదా అయన ఓటమికి కృషి చేశారన్న ఆరోపణలున్నాయి.రానున్న ఎన్నికల్లో పోటీకి రెడీ అయిన జగదీష్ టీడీపీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న టైంలోనే .. లోకేష్ ఈ సారి కూడా భానుదే టికెట్ అని ప్రకటించారు. దాంతో తీవ్ర అసంతృప్తికి గురైన జగదీష్.. టీడీపీ టికెట్ ఇవ్వకపోయినా పోటీలో ఉండటం మాత్రం ఖాయమని అప్పట్లోనే ప్రకటించారు. అప్పటి నుంచి వైసీపీ పెద్దలకు టచ్‌లోకి వెళ్లిన గాలి వారసుడు.. నగరి నుంచి పోటీకి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారంట. ఆ దిశగా ఆయన సీఎంఓలోని ముఖ్యులను కూడా సంతృప్తి పరిచారంటున్నారు.చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ముందు నుంచి గాలి ముద్దుకృష్ణమనాయుడు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భిన్న ధృవాలుగా ఉంటూ వచ్చారు. రాజకీయంగా విరోధులైనప్పటికీ.. వ్యక్తిగతంగా వారి మధ్య సత్సంబంధాలు ఉన్నాయి.. ఈ నేపథ్యంలో గాలి జగదీష్‌కు పెద్దిరెడ్డితో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో పెద్దిరెడ్డి ద్వారా గాలి జగదీష్ నగరి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ పెద్దలు కూడా జగదీష్‌కు అనుకూలంగా ఉన్నట్లు నగరిలో ప్రచారం మొదలైంది. అభ్యర్థిత్వం ఖరారు అయిందని.. ప్రకటించడమే లేటని జగదీష్ అనుచరులు అంటున్నారు.గత ఎన్నికల్లో తన అన్నయ్య భానును ఓడించడంలో జగదీష్ కీలకంగా వ్యవహరించారని.. టీడీపీతో పాటు వైసీపీ శ్రేణులు కూడా అంటుంటాయి. తండ్రితో పాటు గతంలో చాలా కాలం రాజకీయ కార్యకలాపాల్లో యాక్టివ్‌గా తిరిగి ఉన్న జగదీష్ ఆర్థికంగా కూడా బలమైన వ్యక్తి కావడంతో.. భానుకు సరైన ప్రత్యర్థి అతనేనని వైసీపీ పెద్దలు భావిస్తున్నారంట. ఇప్పటికే సీఎంఓ ముఖ్య అధికారి ధనుంజయ రెడ్డితో పాటు వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సైతం ఓకే అన్నారని చెప్తున్నారు.మరోవైపు మంత్రి రోజా కూడా తన ప్రయత్నాలు తానే చేస్తున్నారు .. నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గాల పెద్దలను కలుస్తూ.. తనకు మద్దతివ్వాలని కోరుతున్నారు.. ఇప్పటికే బలిజ మొదలియారు, క్షత్రియ సామాజిక వర్గాలనేతలను కలిసి తనకు అనుకూలంగా పనిచేయమని కోరినట్లు తెలుస్తోంది. అయితే గతంలో విజయపురం మండలం క్షత్రియ సామాజిక వర్గానికి సంబంధించిన బలమైన నేతకు ఎంపీపీ అధ్యక్ష పదవి దక్కకుండా రోజా అడ్డుకున్నారన్న ఆరోపణలున్నాయి .. దాంతో ఆ సామాజిక వర్గం చాలా వరకు రోజాకు వ్యతిరేకంగా ఉందని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మొదలియారు సామాజిక వర్గానికి చెందిన పుత్తూరు పట్టణ నాయకురాలికి మొదలియారు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి రాకుండా రోజా అడ్డుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. అది కూడా ఆమెకి ఇప్పుడు ఇబ్బందిగా తయారైందట. దానికి తోడు విపక్షాలపై ధ్వజమెత్తడంలో ఉందుండే రోజా.. తరచూ పవన్ కళ్యాణ్‌ని టార్గెట్ చేస్తుంటారు. దాంతో రోజాపై బలిజ సామాజిక వర్గం సైతం ఆగ్రహంగా ఉందని చెప్తున్నారుమొత్తం మీద ఇటు పార్టీలో అసమ్మతితో పాటు.. ఆయా సామాజిక వర్గాలు కూడా రోజాకు వ్యతిరేకంగా ఉండడంతో .. ఆమె ఈ సారి గెలిచే ప్రసక్తే లేదని వైసీపీ సర్వేల్లో తేలిందంట .. దాంతో గాలి జగదీష్ కు అవకాశం కచ్చితంగా వస్తుందని వైసీపీ వర్గాలతో పాటు జగదీష్ వర్గం అంటుంది. అదీకాక సామాజిక సమీకరణలు కూడా జగదీష్‌కి కలిసి వస్తాయంటున్నారు. రాయలసీమ రాజకీయాల్లో రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలదే పెత్తనం కొనసాగుతూ వస్తోంది .. ఈ సారి కమ్మ వర్గం నుంచి ఒకరికి అవకాశమివ్వాలని చూస్తున్న వైసీపీ.. జగదీష్‌నాయుడు వైపు మొగ్గు చూపడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా అన్నదమ్ముల సవాల్‌కి నగరి వేదికవ్వనుండటం ఆసక్తికరంగా తయారైంది

## తెలంగాణ నుంచి బకాయిలు తెప్పించండి

విశాఖపట్టణం: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో అందరూ ఒక సారి గమనించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేసిన పార్టీతో షర్మిల చేతులు కలిపి ఏపీకి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఆడుదాం - ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. షర్మిలకు సలహా ఇస్తున్నాను... తెలంగాణాలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. రేవంత్ రెడ్డి సర్కార్ నుంచి మనకి రావాల్సిన రూ. 6 వేల కోట్లు తీసుకురండని సూచించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హయాంలో ఏపీకి రావాల్సిన రూ. లక్ష 80 కోట్ల ఆస్తులు రాబట్టాలని షర్మిలకు మంత్రి రోజా సూచించారు. ఇప్పుడు రాష్ట్రంలో టూర్‌లు పెట్టి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పిన షర్మిల.. తన పార్టీని కాంగ్రెస్‌లో ఎందుకు విలీనం చేశారో చెప్పాలన్నారు. ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారో ఆమె తెలపాలని డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసే వాళ్ళని చెప్పి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్‌లో

# ఖమ్మంపై కన్నేసిన రేణుకాచౌదరి



ఖమ్మం, లోక్‌సభ ఎన్నికలకు మరో రెండు నెలల సమయం ఉంది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు రానున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో సీట్లు ఆశిస్తున్న నేతలు మెల్లగా తమ స్థానాలను పదిలపర్చుకునే ఎత్తుల్లో ఉన్నారు. ప్రధానంగా ఖమ్మం సీటు కోసం పలువురు పోటీ పడుతున్నారు. ఈ క్రమంలో మాజీకేంద్రమంత్రి రేణుకా చౌదరి మరోమారు పోటీకి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మంలో పాగా వేయాలని బిఆర్ఎస్ కూడా ఉత్సాహంగా ఉంది. ఇక్కడ పోటీకి కమలం పార్టీ కూడా రంగం సిద్దం చేసుకుంటోంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుముఖ పోటీకి అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపి నామా నాగేశ్వర రావు, బిజెపి నుంచి పొంగులేటి సుధాకర్ రెడ్డి, పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది ఈ క్రమంలో గతంలో ఎప్పుడు లేనంతగా ఖమ్మంలో రాజకీయ వేడి పుడుతోంది. అలాగే కమ్యూనిస్టులు కూడా మళ్లీ రంగంలోకి రావడంతో పొత్తులో భగంగా వారు కూడా సీటును డిమాండ్ చేసే పరిస్థితి ఉంది. అసెంబ్లీ ఫలితాలను విశ్లేషించుకుంటే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లోక్‌సభ స్థానాలు దక్కుతాయన్న ఆశలు పెరిగాయి. అయితే ఓడిన ప్రముఖులే పోటీలో ముందుంటున్నారు. దీంతో ఇంతకాలం పోటీ చేయాలని భావిస్తున్న తదుపరి లీడర్లు ఇప్పుడు వీరి నిర్ణయంపై మండిపడుతున్నారు. గత ఫలితాలతో కాంగ్రెస్ బలంఆ ఉందని తేలింది. బిఆర్ఎస్ నుంచి పోటీ నామమాత్రం కావడంతో కాంగ్రెస్‌లో గెలుస్తామన్న ధీమాతో పావులు కదుపుతున్నారు. ఇకపోతే ఖమ్మం లోక్‌సభ స్థానానికి బాగా పోటీ ఉంది. ఇక్కడ రేణుకాచౌదరి మళ్లీ బరిలోకి దిగాలని చూస్తున్నారు. అధిష్టానం వద్ద ఆమెకున్న పలుకుబడి, సామాజికవర్గ సమీకరణాల నేపథ్యంలో ఆమె పోటీకి సై అంటున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటుకు ఈసారి గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్ అత్యధిక స్థానాలు దక్కించుకున్న పూర్వపు ఖమ్మం జిల్లా టికెట్‌పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, మరికొందరు నేతలు దృష్టి సారించారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి కూడా ఖమ్మంపై పట్టుదలగా ఉ న్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సర్వేల ద్వారా బలమైన అభ్యర్థులను గుర్తించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కూడా ఆచితూచి వ్యవహరించబోతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ నేతలు కొందరు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే రేణుకా చౌదరి ఇటీవల కొంత క్రియాశీలకంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బలమైన అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాలని కాంగ్రెస్ కూడా పట్టుదలతో ఉంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే లక్ష్యంతో పార్టీ కూడా మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తంగా భట్టి విక్రమార్క సతీమణి కూడా బరిలోకి వచ్చారు.

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్,లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినా... మర్యాద పూర్వకమేనంటూ దాట వేశారు. మరోవైపు అధికార పార్టీలోకి 20మంది ఎమ్మెల్యేలు చేరుతా రంటూ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు తగ్గట్లుగా పలువురు నేతలు చేరుతూనే ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమయ్యింది. ముఖ్యమంత్రిని కలిసి సంసిద్ధత వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వారు కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది... ÷ుజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాలను ఒకపక్క రేవంత్‌రెడ్డి, మరోపక్క పట్నం మహేందర్‌రెడ్డి శాసించారు. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని రంగంలోకి దింపి....తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమిపాలు చేశారు. ఆ తర్వాత ఆయన మల్కాజ్‌గిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడితో పాటు ఒంటిచేత్తో శాసససభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితోపాటు ఆయన సతీమణి, వికారాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మన్ సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అంగీకారం తెలిపారు. మహేందర్‌రెడ్డితో పాటు తాను, అనుచరగణంతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సునీతారెడ్డి ముందుగానే తెలపగా.... సీఎంను కలవడంతో వారు చేరిక ఖాయమని తేలిపోయింది. వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. డిల్లీ వెళ్లి మల్లికార్జునఖర్గే సమావేశంలో చేరాలా లేక...కొండగల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభలో చేరాలా అన్నదానిపై త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందే వీరు కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావించినా... బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. మహేందర్‌రెడ్డికి అప్పటికప్పుడు మంత్రిపదవి ఇచ్చి కాస్త చల్లబరిచారు. శాసనసభ ఎన్నికల్లో ఆ




పార్టీ ఘోర ఓటమితో ఇప్పుడు వారు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. మహేందర్‌రెడ్డి మద్దతుదారులు ఇప్పటికే చాలామంది కాంగ్రెస్‌లో చేరారు. తాండూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు రవి గౌడ్, కరణం పురుషోత్తంరావ్ తదితరులు పట్నం వెంట వెళ్లనున్నారు. వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సునీతారెడ్డి చేవెళ్ల(అఠ!ల్గ!÷గ÷జీ) ఎంపీ టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతోనే వారు సీఎం రేవంత్‌రెడ్డిని కలసి పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ మహేందర్‌రెడ్డి ఆశించగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి బీఆర్ఎస్ కేటాయించింది. దీంతోపాటు మరో నేత మెతుకు ఆనంద్‌తో నెలకొన్న విభేదాల కారణంగానే మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిసింది. వీరితోపాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం. మహేందర్‌రెడ్డి సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డి మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉండనున్నారు. వారు కనీసం తనకు మాట మాత్రం కూడా చెప్పలేదన్నారు. శాసనసభ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లో చేరదామమని వారు ప్రపోజల్ పెట్టినా....తానే వారించానన్నారు. ఇప్పుడు వారు ఇష్టపూర్వకంగానే కాంగ్రెస్‌లో చేరారని నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టం వారిదన్న నరేందర్‌రెడ్డి......తాను మాత్రం బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానన్నారు. ఈయన గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.

# లోకేశ్ యాత్రతో కేడర్‌లో ఉత్సాహం

అమరావతి, టిడిపి పధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 11వ తేదీ నుంచి 'శంఖారావం' పేరుతో మరో యాత్ర నిర్వహించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో యాత్ర సాగనుందని తెలిపారు. లోకేశ్ యాత్రతో టిడిపికి మంచి బలం రానుందన్నారు. కార్యకర్తల్లో జోష్ నింపుతుందని అన్నారు. వైఎస్ జగన్ కుట్రలు, కుతంత్రాల వల్ల చంద్రబాబు జైలుకు వెళ్లడంతో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనుకున్న విధంగా ముందుకుసాగలేదని, కొన్ని నియోజకవర్గాల్లో కొనసాగించలేక పోయారని చెప్పారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం యాత్ర 11 రోజుల పాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగుతుందన్నారు. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతారని చెప్పారు. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, నిమ్మల కిట్టప్ప పాల్గొన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా వర్కర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం జగన్ నియంతృత్వ



పాలనకు పరాకాష్ట అని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఐదేళ్లుగా ఆశాలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ వారి సమస్యలను పరిష్కరించక పోవడం దుర్మార్గం కాదా అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నిం చారు. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు అధికార వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆశాలకు రూ.10 వేలు వేతనం ఇస్తానని ముఖ్యమంత్రిగా మొదటి సంతకం చేసిన జగన్ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేకహోదా హామీని విస్మరించిన ప్రధాని



విజయవాడ,మోదీ ప్రభుత్వం ఏపీకు తరతరాలుగా తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, కేవీపీ రామచంద్ర రావు అన్నారు. శు క్రవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ.. ఏపీకు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్నారని.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. విభజన చట్టంలో హామీలు అమలు కావాలని శక్తికి మించి తాను పోరాడానని తెలిపారు. మోదీ అమరావతికి పవిత్ర జలాలకు బదులు కలుషిత జలాలు తీసుకొచ్చినట్లుందని ఆరోపించారు. వైసీపీ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎవరూ ఏపీకి రాజధాని లేదని మోదీని ప్రశ్నించింది లేదని కేవీపీ రామచంద్ర రావు చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. ఇసుక రవాణా, మద్యంలో వచ్చే ఆర్థిక వనరులు ముఖ్యమంత్రి జగన్‌తో పాటు బీజేపీకు వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో మంత్రులు, పెద్ద స్థాయి నేతలు అరెస్టవుతారని.. కానీ ఈడీ, ఇన్ కం టాక్స్, మోదీ దృష్టిలో ఏపీ క్లీన్‌గా ఉందని అన్నారు. ఏపీలో మంత్రులు, అధికారులపై చర్యలకు మోదీ అంగీకరించరని దెప్పిపొడిచారు. మోదీ సహకారం లేకుండా ఏపీ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేయగలదా..? అని కేవీపీ రామచంద్ర రావు ప్రశ్నించారు.

# తేదీ మార్చకుండా రాజ్యాంగ పీఠికను సవరించవచ్చా?



న్యూఢిల్లీ: పార్లమెంట్ ఆమోదించిన నవంబర్ 26, 1949 తేదీని తేదీని యథాతథంగా ఉంచుతూ రాజ్యాంగ పీఠికను సవరించవచ్చా అన్న సందేహాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యక్తం చేసింది. పీఠిక నుంచి సోషలిస్టు, సెక్యులర్ అన్న పదాలను కోరుతూ మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రమణియన్ స్వామి, న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం పిటిషనర్లకు ఈ ప్రశ్నను సంధిస్తూ ఈ ప్రశ్నలను సమర్పించాలని కోరారు. రాజ్యాంగ పీఠికలో దాన్ని ఆమోద తేదీ ఉందని, ఆ తేదీని మార్చకుండా పీఠికను సవరించడం సాధ్యమేనా అని న్యాయమూర్తి దత్తా ప్రశ్నిస్తూ అలా చేయగలరని తేలితే పీఠికను సవరించడంలో ఎటువంటి సమస్య లేదని అన్నారు.ఈ కేసులో అదే అసలైన ప్రశ్నని సుబ్రమణియన్ స్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను రాజ్యాంగ పీఠికలలో తేదీ పొందుపరిచిన రాజ్యాంగ పీఠిక ఇదొక్కటేనని జస్టిస్ చూసిన దత్తా అన్నారు. ఫలానా రోజున ఈ రాజ్యాంగాన్ని అందజేస్తున్నామని మాత్రమే రాజ్యాంగ పీఠికలలో సాధారణంగా ఉంటాదని ఆయన చెప్పారు. అయితే సోషలిస్టు, సెక్యులర్ అన్న పదాలు రాజ్యాంగ పీఠిక మొదట ఆమోదించినపుడు లేవని న్యాయవాది జైన్. ఒకనిర్దిష్టమైన తేదీతో భారత రాజ్యాంగ పీఠిక అమలులోకి వచ్చిందని, చర్చించకుండా పీఠిక వచ్చి సవరించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ(1975–77) ఉన్న కాలంలో 42వ సవరణ చట్టం ఆమోదం పొందిందని ఈ సందర్భంగా స్వామి జోక్యం చేసుకుంటూ తెలిపారు. ఈ రోజు ఉదయమే కేసు ఫైల్ తమ వద్దకు వచ్చిందని, సమయాభావం కారణంగా వీటిని లోతుగా పరిశీలించలేదని సామికి జస్టిస్ ఖన్నా తెలిపారు. ఈ కేసును సవివరంగా చర్చించాల్సి ఉంది, అందుకోసం తదుపరి వాదనలను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేస్తున్నామని ధర్మాసనం ప్రకటించింది. ఇలా ఉండగా..బలరాం సింగ్ అనే వ్యక్తితోపాటు మరికొందరు పిటిషన్ వేశారు స్వామి పిటిషన్‌ను 2022 సెప్టెంబర్ 2న ధర్మాసనం జతచేసింది. రాజ్యాంగ పీఠిక నుంచి సోషలిస్టు, సెక్యులర్ అనే రెండు పదాలను తొలగించాలని స్వామి, బలరాం సింగ్ తమ పిటిషన్లలో ఉన్నారు. 1976లో అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అన్న పదాలను చేర్చింది. ఈ సవరణతో రాజ్యాంగ పీఠికలో భారతదేశ నిర్వచనం సావరిన్, డెమోక్రటిక్, రిపబ్లిక్ నుంచి సావరిన్, సోషలిస్టు, సెక్యులర్, డెమోక్రటిక్, రిపబ్లిక్‌గా మారింది. పీఠికను మార్చడం, రద్దు చేయడం, సవరించడం సాధ్యం కాదని స్వామి తన పిటిషన్‌లో వాదించారు.

# అనూహ్యంగా పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

అమరావతి,విభజన తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్న పాయింట్ మీదే కాంగ్రెస్ తన ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ అనూహ్యంగా పోటీలోకి దూసుకుని వచ్చింది. బిజెపిపట్ల వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం వైఖరి ఏమిటి అనేదాన్ని బట్టి ఆ పార్టీల పట్ల కమ్యూనిస్టుల వైఖరి ఉంటుంది. అదే సమయంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తుంటే రాజీ పడకుండా కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. దీంతో ఎపిలో రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే కమ్యూనిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ప్రకటించరు. వారు ఖచ్చింతంగా కాంగ్రెస్‌తో కలసి పోరాడుతారు. అలాగే వైసిపి కూడా ఒంటరి పోరుకు దిగుతోంది. అప్పుడు త్రిముఖ పోరు సాగనుంది. గత అనుభవ పాఠాల కారణంగా కమ్యూనిస్టులు టిడిపిని కూడా దూరం పెట్టనున్నాయి. నూతన ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టాలని సిపియం నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ఇండియా కూటమిలో భాగంగా కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలసి పోవడం ఖాయం కానుంది. రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం కూడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటంలో మోడీకి ఏమీ తీసిపోవటం లేదు. అదానీ, అంబానీల స్థావరంగా ఎపి మారింది. గంగవరం పోర్టు వాటాను అదానీపరం చేయటం తాజా ఉదాహరణ. కృష్ణపట్నం ఓడరేవు ఎప్పుడో వారి పరమై పోయింది. అలాగే మన రాష్ట్రానికి చెందిన పలు కార్పొరేట్ శక్తులు జాతీయ స్థాయికి ఎదిగాయి. వారికీ కార్మికోద్యమాల పొడగిట్టడం లేదు. ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టుల ప్రాబల్యాన్ని, ప్రతిష్టను దెబ్బ తీయడం ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే ప్రయత్నాల్లో అధికార వైసిపి ఉందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తూనే ఉన్నారు. పైకి ఏమి చెప్పినా అసలు రహస్యం అదే. ఉద్యోగులలో అసంతృప్తి లేదని, కమ్యూనిస్టులు ఇంకా ఎక్కడ ఉన్నారని చెప్తున్న వారే పనికట్టుకొని కమ్యూనిస్టులపై పథకం ప్రకారం దాడి చేస్తున్నారంటేనే వాస్తవమేమిటో అర్థమవుతుంది. ఆర్థిక సంస్కరణలు ఊపుగా వున్న కాలంలో కమ్యూనిస్టులు బలహీనపడ్డారు. కాని ఇప్పుడు ఒకదాని వెంట ఒకటిగా ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ వర్గాన్ని చుట్టుముట్టాయి. అనేక దేశాల్లో ప్రజా ఉ ద్యమాలు పెరుగుతున్నాయి. పాలకులు మారిపోతున్నారు. కార్పొరేట్ శక్తులు ఈ ప్రమాదాన్ని గుర్తించి రాజకీయాలపై తమ పట్టును పెంచాయి. ఈ క్రమంలోనే మరోసారి కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి తెరలేపారు. మారుతున్న పరిస్థితులను గుర్తించడానికి ఈ పార్టీలు నిరాకరిస్తున్నాయి. మొండిగా అధికారాన్ని కాపాడుకోవటానికి పెత్తందారీ, నిరంకుశ పోకడలు అనుసరిస్తున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి చేసిన ద్రోహం ప్రజలపై బలమైన ముద్ర వేసింది. తమ రాజకీయ ప్రాబల్యం కోసం మతోన్మాద ఎజెండాను రుద్దాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారు. బిజెపి కేంద్ర నాయకులు సైతం దిగి దీనికి



ఊతం ఇస్తున్నారు. గుడిని, గోపురాలను, రథాలను, కట్టడాలను వివాదం చేసి మత విద్వేషాలను పెంచాలని చూసారు. అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం వారికి లొంగిపోయి మతోన్మాద రాజకీయాలకు వంత పాడుతున్నాయి. బిజెపి మతోన్మాద ఎజెండాకు ప్రజా ఉద్యమాలు చెక్ పెడుతున్నాయి. బిజెపి విచ్ఛిన్న రాజకీయాలకు సవాలుగా నిలబడింది కమ్యూనిస్టులే. అందుకనే మతోన్మాద శక్తులకు కమ్యూనిస్టులంటే కడుపు మంట. అటు కార్పొరేట్ ప్రయోజనాలు, ఇటు మతోన్మాద బిజెపి ఒత్తిళ్ళు కమ్యూనిస్టులపై దాడికి ఉసిగొల్పుతున్నాయి. బిజెపి ద్రోహంపై ఒక్కసారి కూడా నోరు విప్పని జగన్ మోహన్ రెడ్డి పనిగట్టుకొని కమ్యూనిస్టులపై దాడికి దిగారు. నేరుగా కమ్యూనిస్టులపై విమర్శలు చేస్తే ప్రజలు సహించరు కాబట్టి అప్రతిష్టపాలైన తెలుగుదేశంతో ముడిపెట్టి కమ్యూనిస్టుల ప్రతిష్టను మసకబార్చాలనే ప్రయత్నం వైయస్ఆర్‌సిపి చేస్తున్నది.రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలు ఒకరి పొడ అంటే మరొకరికి గిట్టనట్లుగా కనిపిస్తుంటుంది. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానికి ధారాదత్తం చేస్తున్నది. సహకార చెక్కర, పాల సంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి రావటం లేదు. ప్రత్యేక హోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. ఎవ్వరు అధికారంలో ఉన్నా ఈ విధానాలపై పోరాటంలో కమ్యూనిస్టులు ముందున్నారు. వివిధ వర్గాలు, తరగతులు చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటున్నారు. అదే కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు పోరాటాలు చేస్తుంటే వైయస్ఆర్‌సిపికి కంటగింపుగా వుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని రావడంతో కమ్యూనిస్టులు కూడా రేపటి ఎన్నికల్లో కలసి పోరాడడం ఖాయం కానుంది.

# దేశంలో ఓటర్ల సంఖ్య సుమారు 97 కోట్లు

న్యూఢిల్లీ : ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలలో ఓటు వేయడానికి సుమారు 97 కోట్ల మంది అర్హులని ఎన్నికల కమిషన్ (ఐసి) శుక్రవారం. 18, 29 ఏళ్ల మధ్య వయో వర్గంలో రెండు కోట్ల మందికి పైగా యువ ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చినట్లు ఇసి తెలియజేసింది. చివరి సారిగా లోక్‌సభ ఎన్నికలు 2019లో రిజిస్టర్ అయిన వోటర్ల సంఖ్య కన్నా ఇప్పుడు ఆరు శాతం పెరుగుదల నమోదైంది.'ప్రపంచంలోనే భారత్‌లో అత్యధిక సంఖ్యలో ఉన్న ఓటర్లు 96.88 కోట్ల మంది రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేయడానికి పేర్లు నమోదు చేసుకున్నారు' అని ఇసి వివరించారు. లింగ దామాషా 2023లో 940 నుంచి 2024లో 948కి పెరిగిందని ఐసిఐ ప్రదర్శించింది. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, వివరాల వెల్లడితో పాటు జాబితాల స్వచ్ఛత, లోపరహితానికి కమీషన్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని కమీషన్ అధికారి ఒకరు తెలిపారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ బాధ్యతలు, ప్రతి దశలో రాజకీయ



పార్టీల భాగస్వామ్యం గురించి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పుణెలో విలేకరుల గోష్ఠిలో వివరించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com